క్లుప్తంగా

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో శుక్రవారం కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు సున్నం సాయిలు మాట్లాడుతూ హిందువులను కించపరుస్తూ మాట్లాడిన మాటల వెనక్కితీసుకోవాలన్నారు. జిల్లా ఓబీసీ నాయకులు వడ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

37వ వార్డులో సానిటేషన్ మాస్ క్లీనింగ్



కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలోని 37వ వార్డులో మున్సిపల్ ఆధ్వర్యంలో సానిటేషన్ మాస్ క్లీనింగ్ కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు వార్డులో 20 మంది కార్మికుల బృందంతో రోడ్లు, మురికాలువలు, ఓపెన్ స్థలాలను శుభ్రం చేసారు. ఈ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ పరిశీలించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కమిషనర్ సుజాత, సానిటరీ ఎస్ఐలు రవీందర్, పర్వేజ్, జవాన్‌లు, కార్మికులు పాల్గొన్నారు.

డీఎస్సీ అభ్యర్థుల అరెస్టు



లింగంపేట(ఎల్లారెడ్డి) : డీఎస్సీని మూడ్నెళ్లవరకు వాయిదా వేయాలని కోరుతూ నిరుద్యోగుల ఆధ్వర్యంలో శుక్రవారం తలపెట్టిన టీజీపీఎస్సీ కార్యాలయం ముట్టడికి వెళ్లే డీఎస్సీ అభ్యర్థులను గురువారం రాత్రి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. అరెస్టు అయిన వారిలో సత్యనారాయణ, సంగాగౌడ్, వివేకానంద, సంజీవులు, సురేష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరం



పిట్లం(జుక్కల్) : మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం లయన్స్ క్లబ్ శాఖ వారు కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య నిపుణులు భాస్కర్‌రెడ్డి 80 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు కాశీరెడ్డి, జోన్ చైర్మన్ కిషన్ తదితరులున్నారు.

బీబీపేట ప్రత్యేక అధికారిగా భాగ్యలక్ష్మి



బీబీపేట : ఎంపీటీసీల పదవీ కాలం పూర్తికావడంతో ప్రత్యేక అధికారిగా జెడ్పీ డిప్యూటీ సీఈవో భాగ్యలక్ష్మి శుక్రవారం బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆమెను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పూర్ణ చంద్రోదయ కుమార్, ఎంపీఓ కృష్ణ, కార్యాలయ సిబ్బంది పూల మొక్క ఇచ్చి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొనడం జరిగింది.

బీజేపీ అనుబంధ సంఘాల కార్యవర్గాల ఏర్పాటు



మాచారెడ్డి : పాల్వంచ మండల బీజేపీ దాని అనుబంధ కమిటీలను శుక్రవారం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా పోసు అనిల్, ప్రధాన కార్యదర్శులుగా రాగవాపురం శ్రీనివాస్ సామగంజి నరేష్, బీజేపీ యువమోర్చా అధ్యక్షుడిగా చెరుకు సత్యం, ప్రధాన కార్యదర్శిగా పోతరాజు రాజేష్, మహిళామోర్చా అధ్యక్షురాలిగా చెప్యాల సంధ్య, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా చెన్నం నర్సారెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా దోమకొండ రాజు, గిరిజన మోర్చా అధ్యక్షుడిగా బుక్యా రాము, ఓబీసీ గొల్ల దాసు నారాయణను నియమించినట్లు అధ్యక్ష, కార్యదర్శులు అనిల్, శ్రీనివాస్ తెలిపారు.

ఆర్ఆర్ఆర్ జాడెక్కడ..?

- ఏడాదిగా మూతపడ్డ రెడ్యూస్–రీయూజ్–రీసైకిల్ కేంద్రం
- ప్రారంభించిన మూణ్నెళ్లకే బంద్
- అప్పట్లో వార్డుకొకటి ఏర్పాటు చేస్తామన్న అధికారులు



బాన్సువాడలో మూతపడ్డ ఆర్ఆర్ఆర్ సెంటర్

బాన్సువాడ : స్వచ్ఛభారత్‌లో భాగంగా బాన్సువాడ మున్సిపాలిటీలో ఏడాది క్రితం ఆర్ఆర్ఆర్(రెడ్యూస్–రీయూజ్–రీసైకిల్) పేరిట ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించారు. అయితే మొదట్లో రెండు, మూడు నెలల పాటు బాగానే కొనసాగినా ఆ తర్వాత దీనికి ఆదరణ తగ్గింది. ప్రతి శుక్రవారం స్వచ్ఛ ఆటో ద్వారా మున్సిపాలిటీ సిబ్బందితో పాటు స్థానిక మహిళ సంఘాల సభ్యులు ప్రచారం నిర్వహించారు. ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. పట్టణ ప్రజల నుంచి ఆశించిన స్పందన రావడం లేదని గత ఏడాది గత ఏడాది మేలో పాత మున్సిపాలిటీ వద్ద ఆర్ఆర్ఆర్ సెంటర్‌ను అప్పటి కమిషనర్ రమేష్ ప్రారంభించారు. కొన్ని రోజులకు పాత బాన్సువాడలో ఒకటి శాశ్వత ప్రాతిపాదికన ఏర్పాటు చేశారు. మొదట్లో మూడు నెలల పాటు ఆయా కేంద్రాల వద్ద వచ్చి ప్రజలు పాద దుస్తువులు(చీరలు, షర్టులు, ప్యాంట్లు), నోటుబుక్స్, టెక్స్ బుక్స్, చిన్న పిల్లల ఆట వస్తువులు తదితర వస్తువులు ఇచ్చేవారు. ఆ తర్వాత అంతగా ఎవరూ రాక పోవడంతో అవి మూతపడ్డాయి.

ప్రచారం చేసినా..

అలాగే ప్రతి శుక్రవారం ప్రత్యేక వాహనం ద్వారా దీనిపై ప్రచారం కూడా చేశారు. వంట సామగ్రి మినహా పాత ఏ వస్తువులనైనా ఇవ్వవచ్చన్నారు. మొదట్లో మంచి స్పందన వచ్చిన రానురాను పూర్తిగా మర్చిపోవడంతో కేంద్రాలు మూతపడ్డాయి. అప్పట్లో ఆయా కేంద్రాల్లో ఇచ్చిన పాత దుస్తులు, వస్తువులను పేదలకు అందజేశారు. మొదట్లో వార్డుకొకటి చొప్పున 19 కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్న అధికారులు పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయారు. సిబ్బంది కొరత కారణంగా వీటి నిర్వహణ తమ వల్ల కాదని చేతులు దులుపుకున్నారు. తర్వాత కాలంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడంతో గత ప్రభుత్వంలో అమలు చేసిన ఈ కార్యక్రమంకు స్వస్తి పలికారు. అప్పట్లో వచ్చిన పాత దుస్తువులు, టెక్స్‌బుక్స్,నోట్ బుక్స్ అన్నింటిని పేదలకు అందజేశామని ఆర్ఆర్ఆర్ సూపర్‌వైజర్ హన్మాండ్లు తెలిపారు. మున్సిపల్ అధికారులు స్పందించి ఆర్ఆర్ఆర్ మళ్లి పునప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.

గ్రామాల సందర్శన



రాజంపేట : రాజంపేట మండల ప్రత్యేక అధికారి రోహిత్‌రెడ్డి శుక్రవారం తలమడ్ల, ఆరెపల్లి గ్రామాలను సందర్శించారు. తలమడ్ల గ్రామంలోని పరిశీలించి వనమహోత్సవానికి మొక్కలు సిద్ధం చేయాలని కార్యదర్శి, ఎఫ్ఏలను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా కొనసాగుతున్న తలమడ్ల, ఆరెపల్లి పాఠశాలలను సందర్శించారు. ఎంపీడీవో కె రాజేశం ఉన్నారు.

ఏబీవీపీ నేతల నిర్బంధం



భిక్కనూరు : మండలకేంద్రంలోని ఏబీవీపీ నేతలను భిక్కనూరు పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. విద్యారంగ సమస్యలపై పోరాటాలు ధర్నాలు చేస్తారన్న సమాచారం మేరకు ముందస్తుగా ఏబీవీపీ నేతలను పోలీసులు అరెస్టు చేసి సొంత పూచీకత్తుపై సాయంత్రం వదిలిపెట్టారు. పోలీసులు అరెస్టు చేసినవారిలో ఏబీవీపీ నేతలు గంధం సంజయ్, శివకృష్ణ, దత్తాత్రేయ ఉన్నారు.

కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని భవన నిర్మాన కార్మికుల సంఘం మండల అధ్యక్షులు సాయిబాబా అన్నారు. శుక్రవారం భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతు కార్మికులకు ప్రభుత్వం బీమా కల్పించాలని, పెన్షన్ అందించాలని అన్నారు. కార్యక్రమంలో శ్యాం, లక్ష్మణ్, కాంతారావు తదితరులున్నారు.

'అమర్‌నాథ్' సేవలో బీబీపేట వాసులు



అమర్‌నాథ్ సేవలో పాల్గొన్న బీబీపేట మహిళలు

బీబీపేట: మండల కేంద్రానికి చెందిన మహిళలు అమర్నాథ్ యాత్రలో భాగంగా శుక్రవారం అక్కడి భక్తులకు సేవలు అందించారు. సిద్దిపేట్ జిల్లాకు చెందిన వారు అమర్నాథ్ సేవాసమితి పేరు మీద 50 రోజులు ఉచిత అన్నదాన కేంద్రం ఏర్పాటు చేయడంతో అక్కడ బీబీపేట మండల కేంద్రానికి చెందిన మహిళలు అన్నదాన కేంద్రంలో సేవలందించారు. బీబీపేట గ్రామ ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

తిరుపతికి కుప్రియాల్ భజన మండలి సభ్యులు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని కుప్రియాల్‌లోని సత్యానంద భజన మండలి సభ్యులు శుక్రవారం తిరుపతికికి బయలుదేరి వెళ్లారు. ఈనెల 7న తిరుపతిలో నిర్వహించే అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొననున్నట్లు నిర్వాహకుడు రాజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన



గాంధారి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంతో పాటు బూర్గుల్ శివారులో శుక్రవారం పర్యటించి మొక్కజొన్న, సోయాబీన్ పంటలను పరిశీలించినట్లు ఏవో నరేశ్ తెలిపారు. మొక్కజొన్నలో కాండం తొలిచే పురుగు, కత్తెర పురుగు ఉన్నట్లు గుర్తించి సంబంధిత రైతులకు నివారణకు తగిన సూచనలు చేసినట్లు ఏవో తెలిపారు.

చెత్తతో ఎరువు తయారుచేయాలి



గోపన్‌పల్లి నర్సరీని పరిశీలిస్తున్న మండల పంచాయతీ అధికారి మహబూబ్

బిచ్కుంద(జుక్కల్) : మండలంలోని గ్రామ పంచాయతీల పరిధుల్లో సేకరించిన చెత్తను కంపోస్ట్ షెడ్‌కు తరలించి ఎరువును తయ్యారు చేయాలని మండల పంచాయతీ అధికారి మహబూబ్ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని గోపనపల్లి గ్రామం నర్సరీ, పల్లె ప్రకృతివనం, కంపోస్ట్ షెడ్, వైకుంఠ ధామంను సందర్శించారు. పంచాయతీ కార్యదర్శికి సూచనలు అందజేశారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



రాజంపేట : మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ జీపీ కార్మికులకు కొంతకాలంగా వేతనాలు ఉన్నాయని అధికారులు స్పందించి పెండింగ్ ఉన్న వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం జీపీ కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి రోహిత్‌రెడ్డి, ఎంపీడీవో రాజేశం, ఎంపీఓ రఘురాంలకు పంచాయతీ యూనియన్ రాజంపేట ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

న్యాయ సంహిత చట్టంపై అవగాహన



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శుక్రవారం మహిళ శిశు సంక్షేమ శాఖ, మిషన్ శక్తి మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో న్యాయ సంహిత చట్టంపై మిషన్ శక్తి జిల్లా కో–ఆర్డినేటర్ శిరీష అవగాహన కల్పించారు. సఖి అడ్వకేట్ నవీన్, ప్రిన్సిపాల్ భానుమతి తదితరులున్నారు.

మలిదశ ఉద్యమకారులను ఆదుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న ఉద్యమకారులు

బాన్సువాడ : మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్‌ను శుక్రవారం బాన్సువాడ మండల మలిదశ తెలంగాణ ఉద్యమ కారులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఉడుత గంగాధర్ మాట్లాడుతూ మలిదశ ఉద్యమకారులపై నమోదైన కేసుల గురించి రాములు నాయక్‌కు విన్నవించామన్నారు. అనంతరం రాములు నాయక్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు గంజివార్ చందు, భీమానాయక్, గైని గంగారం, ఖాదర్, దండు విజయ్ తదితరులున్నారు.

ఆధ్యాత్మికం

హనుమాన్ ఆలయంలో రుద్రహోమం

పిట్లం(జుక్కల్): మండలంలోని హనుమాన్ ఆలయంలో అమావాస్య సందర్భంగా శుక్రవారం ఆలయంలోని అంజనేయ స్వామికి అభిషేకం, రుద్ర హోమం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించామని ఆలయ నిర్వాహకులు తేజ స్వామి తెలిపారు. ఆయన మాట్లాడుతూ నూతన ఆలయ భూదానం కోసం పిట్లంకు చెందిన బెజుగం వనిత జగదీష్ రూ. 11 వేలు, విశ్వనాథ్ రూ. 11 వేల విరాళంగా అందజేశామన్నారు.

అధికారుల తప్పిదాలతో అందని పథకాలు



చాకలి అంజయ్య



పెద్ద సాయిలు

గాంధారి(ఎల్లారెడ్డి) : అధికారుల తప్పిదాలతో అర్హులైన పేద వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడంలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన ఐదు గ్యారంటీల అమలు కోసం గ్రామాల్లో ప్రజాపాలన పేరిట ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అయితే వచ్చిన దరఖాస్తులను కంప్యూటర్‌లో ఆన్‌లైన్ చేయడంలో అధికారులు, కంప్యూటర్ సిబ్బంది పొరపాట్లు చేశారు. దీంతో అర్హులైన చాలా మందికి 200 యూనిట్ల ఉచిత కరెంటు, వంట గ్యాస్ సిలిండర్ రాయితీ రావడం లేదు. జీరో కరెంట్ బిల్లు రావడంలేదని జీపీలో విచారిస్తే ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలని పంపిస్తున్నారు. అక్కడ కంప్యూటర్‌లో చూసిన సిబ్బంది మీ దరఖాస్తు అన్‌లైన్ కాలేదు, మళ్లీ ప్రజా పాలన పెట్టినప్పుడు దరఖాస్తు చేసుకోవాలని చెప్పి పంపిస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన చాకలి అంజయ్య ప్రజా పాలనలక్ష దరఖాస్తు చేసుకున్నాడు. ఆయన దరఖాస్తు నం.43/09సీ రసీదు ఇచ్చారు. గ్రామానికి చెందిన పెద్ద సాయిలు ఆయన భార్య సాయవ్వ పేరున దరఖాస్తు చేసుకున్నారు. ఆయన దరఖాస్తు నం.142/18సీ రసీదు ఇచ్చారు. కాని ఇంత వరకు గృహలక్ష్మి, గృహజ్యోతి పథకాలు అందడంలేదు. ఎన్ని సార్లు ఎంపీడీవో కార్యాలయానికి తిరిగినా ఫలితం లేదు. మీ దరఖాస్తు ఆన్‌లైన్ కాలేదు మళ్లీ చేసుకోవాలని చెప్తున్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పథకాలు అందని వారు వందల సంఖ్యలో ఉన్నారు.

ఎరువుల కొరత లేకుండా చర్యలు



భిక్కనూరు : రైతాంగానికి అవసరమైన ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఏడీఏ అపర్ణ అన్నారు. శుక్రవారం ఆమే భిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామంలోని సింగిల్‌విండోలో ఎరువుల నిల్వలను ఆమె పరిశీలించారు. యూరియా ఎరువు బస్తాలను అధిక సంఖ్యలో తెప్పించాలని ఎరువుల కొరత లేకుండా చూడాలని సూచించారు. ఏవో రాధరెడ్డి ఏఈవోలు ఉన్నారు.

నిల్వ ఉన్న నీరు తొలగింపు



భిక్కనూరు : వర్షాకాలం ప్రారంభమైనందును నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు విజృంభించే అవకాశం ఉందని వెంటనే నిల్వ ఉన్న నీరును తొలగించాలని భిక్కనూరు పీహెచ్‌సీ ఎంపీహెచ్ఈవో వెంకటరమణ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో వైద్యసిబ్బంది, ఆశ వర్కర్లు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల్లో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలించాలి



జంగంపల్లిలో పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో



మీసానిపల్లిలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీవో

భిక్కనూరు : అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులను వెంట వెంటనే చేపట్టాలని జీపీ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చినట్లు భిక్కనూరు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని జంగంపల్లి గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. పన్నులు సకాలంలో చెల్లిస్తే గ్రామాలను వేగవంతంగా అభివృద్ధి చేయవచ్చన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సంబందించిన డ్రెస్సులను కుట్టే కేంద్రాన్ని సందర్శించారు.

ఎల్లారెడ్డిలో..

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా తగిన చర్యలను తీసుకోవాలని ఎంపీవో ప్రకాష్ అన్నారు. శుక్రవారం మండలంలోని మీసానిపల్లి జీపి రికార్డులను తనిఖీ చేశారు. నర్సరీ, ప్రకృతి వనం పరిశీలించారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి తదితరులున్నారు.

స.హ. చట్టం అమలుకు చర్యలు తీసుకోవాలి



జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ప్రతినిధులు

కామారెడ్డి అర్బన్ : జిల్లాలో సమాచార హక్కు చట్టం అమలుకు సంబంధించి మండలాలు, జీపీల్లో అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) డి.శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన వారిలో సహ చట్ట పరిరక్షణ కమిటీ నాయకులు ఎస్.ప్రదీప్‌కుమార్, ఈక శ్రీనివాస్ తదితరులున్నారు.

ఎల్లారెడ్డి : సమాచారహక్కు చట్టం ద్వారా అన్ని వివరాలను పొందవచ్చని స.హ. చట్టం జిల్లా సలహాదారు లింగమయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని బ్రిలియంట్ పాఠశాలలో విద్యార్థులకు సమాచారహక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం నాయకులు మధుసూదన్, ప్రభాకర్, పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వర్‌రావు తదితరులున్నారు.

జీవదాన్ మోడల్ పోలింగ్



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : పట్టణంలోని జీవదాన్ పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికల నిర్వహణపై శుక్రవారం అవగాహన కల్పించారు. పాఠశాలలో విద్యార్థులకు ఓటు వేసే విధానం, కౌంటింగ్, అభ్యర్థుల నామినేషన్ల పర్వం, ఎన్నికల ప్రచారం, ఖర్చు వివరాలు తదితర వాటికి సంబంధించి అవగాహన కల్పించి, మోడల్ ఓటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బాబు, వైస్ ప్రిన్సిపల్ జోబిష్ తదితరులున్నారు.

చేతులు శుభ్రంగా కడుక్కోవాలి



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : తీవ్ర విరేచనాల నివారణ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు చేతులు కడుక్కునే విధానాన్ని శుక్రవారం మండల కేంద్రంలో ఎస్ఎస్ఎం వెంకటలక్ష్మి నేర్పించారు. కాల కృత్యాలు తీర్చుకున్నాక, భోజనం చేసే ముందు చేతులను సబ్బుతో కడుక్కోవాలన్నారు. ప్రతి ఇంట్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అంగన్‌వాడీ టీచర్ గౌరమ్మ, సిబ్బంది భార్గవి, కవిత తదితరులు ఉన్నారు.

సంక్షిప్తం

నేడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డిలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో శనివారం కుక్కలకు ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలను వేయనున్నట్లు పశుగణ సహాయకుడు జుగల్ కిషోర్ తెలిపారు. కుక్కలు పెంచుకుంటున్న యజమానులు తమ కుక్కలకు టీకాలు తప్పకుండా వేయించాలని ఆయన పేర్కొన్నారు.

26వసారి రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డికి చెందిన ఓ వృద్ధురాలికి కాలు చికిత్స కోసం బి నెగిటివ్ రక్తం అవసరం కాగా కామారెడ్డి రక్తదాతల సమూహం ద్వారా పట్టణానికి చెందిన శ్రీధర్‌గౌడ్, సురేష్ స్పందించి 2 యూనిట్ల రక్తదానం చేశారని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సమన్వయకర్త బాలు తెలిపారు. ప్రభుత్వ టీచర్ శ్రీధర్‌గౌడ్ 26వ సారి రక్తదానం చేశారన్నారు.

ఆటో యూనియన్ కార్యవర్గం ఏర్పాటు

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : తాడ్వాయి శబరి హన్‌మాన్ ఆటో యూనియన్ నూతన కార్యావర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా జి శంకర్‌గౌడ్, అధ్యక్షుడిగా గొల్కొండ రాజయ్య, ఉపాధ్యక్షుడిగా గైని చిన్న రాజయ్య, కోశాధికారిగా ఈ వెంకాగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా ఏ కిషన్ రావు, ఎండీ ఖరీం, నరేందర్, ఎస్ రమేష్, పి స్వామిను ఎన్నుకున్నారు.

యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా అభినవ్

నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు మేనేజర్‌గా అభినవ్ బాధ్యతలు స్వీకరించారు. ఎల్లారెడ్డి మండలం లక్ష్మాపూర్ యూనియన్ బ్యాంకు మేనేజర్ అభినవ్ బదిలీపై ఇక్కడకు వచ్చారు.

టీఎన్జీవో ప్రాథమిక సభ్యత్వ కార్యక్రమం

కామారెడ్డి అర్బన్ : తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం 2024–25 సభ్యత్వ నమోదులో భాగంగా శుక్రవారం కలెక్టరేట్‌లోని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఉద్యోగులకు ప్రాథమిక సభ్యత్వం అందజేసినట్లు టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరాల వెంకట్‌రెడ్డి, బి సాయిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబర్‌సింగ్, సాయినాథ్ తదిరులు పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్ల వితరణ



కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రానికి చెందిన యువకులు జంగం నరేష్, అల్వాల ప్రసాద్‌లు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్న రోగులకు, రైల్వేస్టేషన్, ఫుట్‌పాత్‌లపై ఉన్న నిరుపేదలకు భోజన ప్యాకెట్లను వితరణ చేశారు.

'ఎస్జీటీలను రిలీవ్ చేయాలి'

కామారెడ్డి అర్బన్ : జిల్లాలో బదిలీ అయిన ఎస్జీటీలను బేషరతుగా ఆయా స్కూళ్ల నుంచి రిలీవ్ చేయాలని పీఆర్‌టీయూ తెలంగాణ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం పీఆర్‌టీయూ తెలంగాణ అధ్యక్ష, కార్యదర్శులు అంబీర్ మనోహర్‌రావు, జపాల లక్ష్మీరాజం డీఈవో ఎస్ రాజుకు వినతి ప త్రం అందజేశారు. మల్టీజోన్–1లో మిగిలి ఉన్న పీజీహెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీలను వెంటనే నియమించాలని, ఎంఈవో ఖాళీలను భర్తీ చేయాలన్నారు.